
రామనాథంగారి కుటుంబం మధ్యతరగతి కుటుంబం. ఎదుగు పొదుగూ లేని గుమాస్తా జీవితం, వయస్సులో వున్నప్పటి సంపాదన, ఓపిక అన్నగారి సంతానంకే ఖర్చుపెట్టారు. రామనాథంగారి భార్య శాంతమ్మగారు శాంత మూర్తి. పేరుకు తగిన గుణవంతురాలు చిన్న తనంలో కాపరానికి వచ్చినా, భర్తతో సహక రించి సహనంతోను, మంచితనంతోను, అత్త మామల సేవకు, బావగారి సంతానానికి చాకిరీ చేసిన పుత్తమురాలు. యిక తమకు సంతానం

# కలలు కన్న రాధ

సీతాలక్ష్మీరాజ్



ప్రాప్తి లేదని నిరుత్సాహంతో కాలం గడప సాగారు. "కట్టింది చీరెకాదు, కనది కడుపు కాదు" అన్న సూక్తి రామనాథంగారి దంప తులపట్ల రుజువైంది. అన్న, వదిన, తల్లి, తండ్రి గతించినా బాధ్యతలు, బరువులు మోసి యింతవార్ని అంతవార్ని చేసారా దంప తులు. వారి మంచితనంకి భగవంతుడు మెచ్చి, వరమిచ్చాడా! అన్నట్లుగ రామనాథంగారికి చాలా కాలానికిగాను సంతానం కల్గింది. వారి ఆనందంకి అవధులు లేవు. ఏమైనాసరే తమ పిల్లలకు ఏలోటూ రాకూడదు అనే నిర్ణ యానికివచ్చి, ప్రైవేట్లు చెప్పి, ట్రైవు నేర్పించి పిల్లలను అతి గారంగా చూడ సాగారు. వారికి ముగ్గురు ఆడపిల్లలు, ఒక మ పిల్లవాడు కల్గాడు.

వారు సంతానం పొందటం ఒక నేరంగా భావించి, అన్నగారి సంతానం తొంగి అయినా చూడలేదు. ఆయన అందుకు బాధపడలేదు. తమ కర్తవ్యం నెరవేరిందని, వారు వాళ్ళ కాళ్ళపై నిలబడగల స్తోమతు వచ్చిందని తృప్తి పడ్డారు.

రామనాథంగారి సంతానం నల్గురు. శారద లక్ష్మి, రాధ, రవి.

శారద, లక్ష్మి గొంతెమ్మ కోర్కెలు కోరి మారాంచేసి అయినాసరే తీర్చుకునేవారు. రాధ, రవి యిచ్చిన దానితో తృప్తిపడి ఆనం దించేవారు ఒక్క తల్లి పిల్లలలోనే యింత బేధంవుంటే పరాయివార్ని అని లాభం ఏమిటి? అని రామనాథంగారు బరువుగా నిట్టూర్చే వారు.

తల్లి శాంతమ్మగారికి ఓపిక రాను రాను నశించి పోయింది. తన పిల్లలకు చేసుకోవచ్చే పరికి యిలా అయిందేమా? అని చింత పడేది.

తండ్రి ఎలా సంపాదిస్తున్నాడు? తల్లి ఎలా పెట్టి సమర్థిస్తుందన్న ఆలోచన వచ్చేది కాదు. శారదకి, లక్ష్మికి. కాల ప్రభావం అయి తేనేం, పరిస్థితుల పరిణామం అయితేనేం మానవునిపై బ్రహ్మాస్త్రంలా అమోఘంగా పనిచేస్తుందన్న సత్యం, రామనాథంగారి పట్ల నిజమైంది ఆయనలో వయస్సు ముదురు తున్న కొలదీ, విసుగు, అసమర్థత ఎదిగే పిల్లల ఆశలు, ఆశయాలు, తన మెదడులో మెదిలి అహో రాత్రులు సంపాదనకోసం ఆరాటపడేవారు. సంతానంవల్ల మున్ముందున తమకు సుఖం వున్నదో లేదో కాని, వారి ఆశలు తీర్చటం మాత్రం తమవల్ల కాదని, వయస్సు మీరిన తర్వాత సంతానంవల్ల కల్గిన పరి ణామం అంతేనని రామనాథంగారి దంపతులకు బాగా తెల్సును.

* * *

పెరట్లో మల్లెపందిరి క్రింద, నులక మంచంపై కూర్చుని, ఆకాశంలో నక్షత్రాలు, మిలమిల మెరిసే వాటి మధ్య ఠీవిగా రాజ కుమారుడిలా వెళ్ళే చంద్రుణ్ణి చూస్తూ కలల వాళ్ళో సోలిపోయేవారు అక్క చెల్లెళ్ళు.

"నేను అందమైన యువకుణ్ణి, ఐశ్వర్య వంతుణ్ణి నా కనుగుణంగా వుండే భర్తను చేపట్టి, ఆస్తి, అంతస్తులు వున్న గృహిణిలా మహారాణిలా వెళ్ళిపోతాను.

నా కోర్కెలు తీర్చేవాణ్ణి చేసుకుంటాను. కాని అమ్మలాగా బండ చాకిరీచేస్తూ—రోగిష్టి మారిదానిలా తయారవను, నాన్నగారిలా నాను గెద్దులా చాకిరీచేసి, వారిలా జీవితంతో

రాజీ పడను. నాతోనే జీవితం రాజీ పడేలా చేసుకుంటాను'' అనేది శారద సగర్వంగా. తండ్రి చెప్పించలేనన్నా కావాలని పట్టుపట్టి కాలేజీలో చేరింది తను. బాయిస్ అంతా, తను మాట్లాడితే చాలని, ఓరచూపు విసిరితే చాలని వెర్రెత్తించే తీరున అలంకరణ చేసుకొనేది. కొందరు, తోటి విద్యార్థినులు అనుకరించేవారు. మరి కొంతమంది బుద్ధిమంతులు కిసుక్కున చాటుగ నవ్వుకునేవారు, ఇళ్లల్లోనుండి తొంగి చూసి, ''ఇదేం పోయే కాలం తల్లీ, చూసావా వదినా, ఆ పోయే అమ్మాయి నడక, కట్టు, బొట్టు, తీరూ హవ్వ, కలికాలం పాడు బుద్ధులూను. మన కాలంలో యిలా వుండేవాళ్లా? ఎందుకు వచ్చిన చదువులు, అందం, అంగసౌష్టవం, బజార్లో మిఠాయిలా ప్రదర్శించే తీరు. ఛీ... ఆడవాళ్లకే తలవంపులు, అన్న మాటలు చెవికి శోకినా, లెఖ్ఖచేసేది కాదు శారద.

ఆ పుణ్య దంపతుల కడుపున చెడ బుట్టారు వీళ్లు అనే మాటలు, గాలికి వదిలేసేది శారద. అక్కబాట తనకు పూల బాటగా ఎంచి అనుసరించేది లక్ష్మి.

''నీవైతే అందమైనదానివక్కా, నీ అంత అందం నాకు లేదు. ధైర్యంకూడా అంతంత మాత్రమేలే. ఆఫీసర్ భార్యనై భర్త, పిల్లలతో హాయిగా వుండాలని, అంతస్తు అనుభవించాలనే వుంది. కాని అక్కా నాన్నగారు మన ఆశలు తీర్చి, ఆశయాలు నెరవేర్చగలరంటావా?'' అంది లక్ష్మి సందేహాత్మకంగా.

''తీర్చకపోతేతీర్చుకోవాలి! కానివాజమ్మల్లా చేతులు ముడ్చుకుని కూర్చుంటామా? స్త్రీకి ఎంత గౌరవం, ఎన్ని సమాన హక్కులు, మనతో రాజీపడి భర్త అనుగుణంగా నడుచుకోకపోతే కోర్టు వుంది. వుద్యోగం వూడ పోతుంది. ఆస్తిలో వాటా వస్తుంది. మన అంతస్తుకి ఏ లోటూ వుండదు పోయేది మగవాడి పరువే? ఇందిరాగాంధీ చూడు దేశాన్ని ఎంత చక్కగా ఏలి జయిస్తున్నదో, స్త్రీ కట్టుబాట్లు, నాల్గు గోడలమధ్య మగ్గి కూపస్థ మండూకంగా మెదల నక్కర్లేదు. స్త్రీకి అన్ని రంగాలలోను ప్రథమ స్థానం అని మరువకు చెల్లీ'' అని హాస్యంగా వెలిబుచ్చింది శారద. ''కోర్కెలు తీరనినాడు మన జీవితాలు నిరర్థకమై, నిస్సారమై జీవితం వ్యర్థమనిపిస్తుంది. అంతకన్న మరణం నయం అన్పిస్తుంది కదక్కా,'' అంది లక్ష్మి. స్త్రీకి పిరికితనం వుండబట్టే ఆనాడు అబల అన్నారు. ఈనాడు స్త్రీ సబల అని నిరూపించుకుంటోంది. మరణించాలనుకొనేవారు ఆనాడు. ఎదిరించి, జయించాలనుకుంటున్నారు యీనాడు. అన్నది శారద. లక్ష్మికి కొండంత ధైర్యం వచ్చేసింది. అక్క అన్నమాట ప్రతిదీ అక్షర సత్యం అనుకునేది.

రాధకి వారి అభిప్రాయాలు తెలియక పోయినా కొన్ని కొన్ని మనస్సుకి హత్తుకుపోయి బాగా గుర్తు వుండేవి. అక్కలకి పొట్టిఅయి పనికిరాక పడవేసిన బట్టలు కట్టుకునేది. వారు తినగా మిగిలింది తల్లితోపాటు, తను, రవీ పంచుకుని తిని తృప్తిపడేవారు.


తల్లికి ఆనందంతో కళ్లు చెమ్మగిల్లేవి. చిన్నవారైనా భగవంతుడు మంచి మనస్సు, అర్థం చేసుకోగల బుద్ధి యిచ్చినందుకు. తృప్తిపడేది ఆమె. ఎప్పుడైనా పనిచేసుకోలేకపోతే ''నేను చేస్తాలేమ్మా, అని తన చిన్నారి చేతులతో సాయపడే, రాధ, రవి అంటే శాంతమ్మగారి దంపతులుకి అత్యంత ప్రేమాభిమానాలుండేవి.

రాధ అందానికి మారుపేరు. చక్కటి అంగసౌష్టవం, బంగారు చాయ మేను, సంపెంగ మొగ్గలాంటి నాశిక, చిన్న లక్క పిడతలాంటి నోరు, చిన్న గడ్డం కొసతేలి అందంగా వుంటుంది. చంద్రబింబంలాంటి మోము, పాలమీగడలాంటి చెక్కిళ్లు నిడుపాటి విగ్రహం సోగ కన్నులు, బారైన జడ. యీఅందాల రాశికోసం ఆ మాధవుడు ఎందు దాగివున్నాడో — అని హాస్యం పట్టించేవారు తోటి స్నేహితురాళ్ళు.


''శాంతమ్మకు తగిన కూతురు అన్పించుకుంది. నడకలోవినయం,మాటల్లో మాధుర్యం, చేష్టలలో అందం. అందానికి నిర్వచనంరాధ. వెర్రిఫేషన్లు చేయకపోయిన అందాల రాణిలా మెరిసిపోతుంది. అనే పెద్దల వాక్కులు, (చుట్టుపట్ల వారు) రాధ చెవులకు సోకినా తనపని తనదే అన్నట్లు స్కూలు, యిల్లుతప్ప మరో ధ్యాసలేదు.

శారద, ప్రసాద్‌ను ప్రేమించింది. ఆతడు శారదకోర్కెలకు అనుగుణంగా తగిపోయాడు. ఆమె విధించిన ఆంక్షలకు కట్టుబడి, అందానికి దాసుడైనాడు. ప్రసాద్ తల్లి-దండ్రులు ప్రేమ—వివాహాలకు ప్రాముఖ్యత నివ్వరు. అలా అని వారికోర్కెలను నిరసించరు. తమ అంతస్థుకు లోపంరాకుండా కట్న కానుకలతో వివాహం జరగాలని ఆశించారు. పెళ్లిచూపులు తతంగం లాంఛనాలు — వగైరా యధావిధిగా జరిపించారు. పెళ్లి ఘనంగా జరగాలని ఏ లోపం రాకూడదని నిష్కర్షగా చెప్పారు. రామనాధంగారు మారు మాట్లాడకుండా అనుకున్న విధంగా వివాహం జరిపించారు. శారద అత్తవారింటికి వెళ్లిపోయింది.

అక్కకన్న నేను తీసిపోయానా అని లక్ష్మి



35 సం॥ అనుభవం
వరిబీజము బుడ్డలు బీజకుట్టు
మొదలగు వ్యాధులకు ఆపరేషన్
లేకుండా గ్యారంటిగా బాగుచేయబడును
రే అండ్ కో ఆసుపత్రి
గౌలిగూడ నయ బస్ డిపో ఎదుట,
రామ్ మందిర్ రోడ్, హైదరాబాద్-12 ఆ.ప్ర
ఆఫీస్ ఫోన్: 42870 ఇంటి ఫోన్: 38544

SEL-TEX

• ఎగ్జిమా
• పక్షపు దురదలు
• పొక్కులు
• చలిపగుళ్ళు
• మొటిమలు
తామరగజ్జి ఆయింట్‌మెంట్
PHARMA-MEDICO (INDIA) PVT. LTD.
BOMBAY-60-NB
ఏజెంట్లు: (1) సిటీ ఫార్మా డిస్ట్రిబ్యూటర్సు,
భావనారాయణవీధి, విజయవాడ—1, (ఆం.ప్ర.)
(2) ఫార్మా ట్రేడర్సు (హైదరాబాద్),
కందస్వామిరోడ్, సుల్తాన్‌బజార్,
హైదరాబాదు (ఆం.ప్ర.)

మీకు సంతానం లేదా ?

ఆపరేషన్, యితర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణు లనేకులు మా సలహాలచే సంతాన వంతులయి యిచ్చిన యోగ్యతా పత్రములు గలవు. స్త్రీ పురుష వంధ్యాదోష వివరణ విపులము.
ఉచిత వివరములకు
శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషన్ వద్ద, రామాలయం వీధి,
తెనాలి — 2.

# కలలుకన్న రాధ

రమేష్ అనే యువకుణ్ణి ప్రేమించింది. అతడు డబ్బు, హోదాగలవాడు. అతడి తల్లి-దండ్రులు, కట్నం వద్దు కాని, పెళ్లి ఘనంగా జరగాలి అన్నారు. వారికి అనుగుణంగా మసలుకుని, ఆ వివాహంకూడా అయిందన్పించారు. రామనాథంగారి దంపతులు.

చివరకు యిల్లు, పొలంపోయి, వారి వారి ఆడంబరాలకి చితికిపోయిన ఆ దంపతులు నోరులేని పసివారికి అన్యాయం జరుగుతుందని కుమిలిపోయారు. తమ యింట్లోనే అద్దె కట్టుకుంటూ చాలీచాలని సంపాదన, ఎదగవలసిన పిల్లలు, పీడించే అనారోగ్యంతో సతమతమైపోయారు. రామనాథంగారి దంపతులు.

పరిస్థితులను అర్థంచేసుకున్న రాధ, రవితోపాటు మరికొందరి పిల్లలను చేర్చి, తండ్రి చెప్పే ప్రైవేట్లు తాను చెప్తూ, తండ్రి, చెప్పే ట్యూషను పాఠాలు తాను నేర్పుతూ, బట్టలుకుట్టి, తల్లికి చేదోడు, వాదోడుగ తల్లి-తండ్రులను ఆదుకుందుకుగాను ఇంటర్‌తో ఆపేసింది రాధ.

అర్థం చేసుకున్న రాధ గొప్పమనస్సుకు ఆనందించి దీవించారు ఆ దంపతులు.

కొడుకుని ఏకొట్లోనో గుమాస్తాగా చేర్పించాలని ఆశించారు. మగపిల్లవాడు. పెద్దతనంలో మిమ్మల్ని ఆదుకోవల్సినవాడు. తమ్ముడి చదువు ఆపవద్దని బ్రతిమిలాడి కాలేజీలో చేర్పించింది. రాధ తల్లి-దండ్రులు చిన్నవారి స్థితికి అనుక్షణం బాధపడని రోజులేదు. వీరైనా మంచి మనస్సుతో లేకపోతే యిక తమగతి ఏమవునో? అని, బాధపడి, పరిస్థితులతో రాజీపడి, తృప్తిపడేది. తల్లి శాంతమ్మగారు.

రాధ అక్కలలాగా గొప్పకలలు కనలేదు. కాని కనీసపు కోర్కెలను కలలుగా కనేది రాధ తనను అర్థంచేసుకొనే భర్త, ముత్యాలవంటి, ఆరోగ్యమైన ముగ్గురు బిడ్డలు, అక్కలకు తీసిపోకుండా తల్లి-తండ్రులకు బాధ కల్గకుండా కలిగేస్థితి కోరేది. అక్కలకన్న తక్కువస్థితి ఏర్పడితే తనను కన్నెత్తి, చూడటానికి, పెదవి విప్పి పలకటానికి సాహసించరు. అందుకే అలా తను వుండాలని కోరుకుంది రాధ. కాదు కలలు కన్నది. ఎప్పుడైనా పుట్టింటికి వస్తే, శారద, లక్ష్మిలు "మా పిల్లలకు ఈ పాడు నులక మంచాలలో నిద్రపట్టదని, ఫాన్ లేకుండా పడుకోరని, పాడుకొంప అంటే అసహ్యమనీ, గాజుప్లేట్లకన్న వెండి పళ్లేలలో డైనింగ్ టేబుల్ పైనే వాళ్లకు అలవాటని, నిరసించేవారు. తల్లి పెట్టినచీరె కట్టుకుంటే తమ అంతస్థుకి లోపం అని పనివాళ్లకు పారవేసేవారు. యింటాబయటా ఖరీదుగల చీరెలలో గడిపే అక్కలంటేనేరాధకుఅసహ్యం. యిన్నాళ్లూ ఏయింట్లో పెరిగారు ఏ పెట్టుతో పెరిగారు, ఎవరిప్రేమానురాగాలతో జీవించారు అన్నది గుర్తులేకుండావున్న అక్కల అహంకారానికి అసహ్యించుకునేది రాధ. "మంచి చీరె కట్టాలని, మంచి యింటిలో బ్రతకాలని భర్తతో కనీస సుఖాలు అనుభవించి పంచుకోవాలని, పిల్లలతో ఆ యిల్లు కళకళలాడాలని, మెట్టినచోట, ఆదరణ పొందాలని కలలుకనేది రాధ. తను ఎవ్వర్నీ ప్రేమించదు. అసలు ప్రేమ అంటేనే తెలియదు. దానికి అర్థంలేదు. అనుకునేది రాధ. తల్లిదండ్రుల తృప్తి తనకు శ్రీరామరక్ష అనే భావించేది రాధ.

ఒకనాడు తండ్రి రామనాథంగారు రాధను పిల్చి ఇలా అన్నారు.

"అమ్మా రాధా, చిన్ననాటినుండి నీ మనస్సు అమృతం. నన్ను అపార్థం చేసుకోవనే భావిస్తాను. నా పరిస్థితులు నీకు తెలియనివి కావు. నాదంటూ యింక ఏమీ మిగల్లేదు. నేనా రిటైరైపోయాను. వచ్చే పింఛన్, మన యింటిఖర్చుకే సరిపోతోంది." అంటూ సాలోచనగా రాధ మొహంలోకి చూసారు. తండ్రి ఏమి చెప్తున్నదీ రాధకి బోధపడలేదు. కాని ఏదో జటిల సమస్య తండ్రిని బాధిస్తున్నదన్న సంగతి రాధకు తెల్సు. అందుకనే సంశయించకుండా "నాన్నగారూ మీ మాట నేనెప్పుడూ కాదన్ను. మీ యిష్టం. మీరు నిస్సందేహంగా మీ అభిప్రాయం చెప్పండి" అంది.

రామనాథంగారి మనస్సు ఆనందంతో పొంగిపోయింది. "నీ సంగతి నాకు తెల్సు తల్లీ. అందుకే యీ మాటను చెప్పటానికి నాకు నోరాడటంలేదు." అన్నారు కన్నీరు ఉత్తరీయంతో అద్దుకుంటూ.

రాధ తండ్రి వదనంలోకి ప్రశ్నార్థకంగా చూసింది. రామనాథంగారు. శాంతమ్మను పిల్చి విషయము విశదపర్చారు. రెండో పెళ్ళి. ఆయన బాగా ఆస్థిపర్లు. అయితే తొలిభార్య సంతానం వుంది, వారు పెద్దవారైనా,

# సామాన్యుని సణుగుడు

"అన్ని గేదెల పాలు తెల్లన్న కాని వాటిలో కలిసే తీర్తాయి నీళ్లన్నా" అన్న పాట పాడుకుంటూ సైకిల్ పాల కుర్రాడు వెళ్లిపోతాడనుకుందాం ... పాలలో నీళ్లు కలుస్తాయన్న శుద్ధ నిజం అతగాడు వెల్లడి చేస్తున్నాడనీ ప్రశంసించుదాం ... అతనవి తీసుకుపోయి కాఫీ హోటళ్ల వారికి పోస్తాడనీ భావిద్దాం ... పాల కుర్రాడు పాలలో నీళ్లు కలపడం మీద యింత రాగాలు దీయడమెందుకూ అంటారా ? పాలకుర్రాళ్లు యిప్పుడు పాలు "యింటిగ్రేటెడ్ మిల్కు ప్రాజెక్టు వాళ్లకే పోస్తారు. గేదెలు, మేకలు, గొర్రెలు, ఆవులు (?) వీటి పాలన్నీ తెల్లగా వుంటాయి. వాటిని కలిపితే కలుస్తాయి. పాలలో పాలు కలిపి, వాటిని చల్లబరచి సీసాలకెక్కించే ముందు వెన్నతీసేసి ఆ సీసాలన్నింటినీ లారీల్లో కెక్కించి "మిల్క్ బూత్"లు (పాల కేంద్రాలా ? చౌకీలా ? ఏమో పాల కార్డు మీద యింగ్లీష్‌లోనే వుంటుంది ప్రభుత్వం వారి నిశానీ అంతా) అంతేనా అంటారు వాటిని... వాటికి తెచ్చేస్తారు ! తెల్లారగట్ల 4 గంటలకి పాలసీసాలు తీసుకుని ప్రాజెక్టు వారి వెన్నతీసిన పాలు "నీళ్లు"వేసి వస్తాయని అనుకుంటారు. మరి అక్కడ మసక చీకట్లో, బోలెడుమంది పాల అమ్మాయిలు [కృష్ణా, గుంటూరు జిల్లాల్లో అలాగే అంటారు. వైజాగ్‌లో ఏమంటారో ?] వాటిని "కేసు"ల్తోటి తీసుకుంటారు.

ప్రాజెక్టు వారి 'సీలు' సీలులాగే వుంటుంది మరి... యిళ్లకి వచ్చేసరికి సీసాలు కొన్నింటికి "వెల్తి" వుంటుంది. కొన్ని సీసాల్లో నీర క్షీర న్యాయాన్ని రుజూచేస్తూ "నీరం" కూడా చేరివుంటుంది... ఏమని అడిగితే "మాకు తెలీదు 'మిల్క్ బూతా సామీ' [ఈ సమాసం తెనుగు నుడి కారానికే వ్యావహారిక సొంపు కదూ !] అట్లాగే యిచ్చాడంటుంది" "పాలమ్మి"-నీళ్లుండగానే నీళ్లు ఎలా కలుస్తాయి... ప్రాజెక్టు వాళ్లకే తెలియాలి ఆ సంగతి అంటాడు ... "మిల్క్ బూత్" ఆసామీ – యిందులో కొందరు ప్రవేటు "మిల్క్" ఆసాములు. మరికొందరు ప్రాజెక్టు వారి వుద్యోగులు. పాలు తెచ్చే 'క్షీరకాంత'లు మేం కలప లేదంటారు... క్షీర పంపిణీ కేంద్ర యజమానులు "అమ్మమ్మ ! మాకావైనం తెలియదంటారు. లారీలో వస్తున్నప్పుడు మనదేశపు రోడ్ల గతుకులు చూశారుగా వాటి మూలంగా కదిలి కదిలి పాలు తరిగాయో ? లేక ఒక్కోసారి పల్చనిపాలే యంత్రాలు సీసాల కెక్కించాయో అంటారు, క్షీరవాహకులు – ప్రాజెక్టు వారేమో – సామాన్యుల మొర లాలకించే స్థాయిలో వుండరు ... పెళ్లిళ్లకాలంలో సీసాలు తొందరగ వెళ్తేకాని దొరకవు... శతదినోత్సవాల కాలంలో ... తిరణాల రోజుల్లో అన్నింటిని మించి వేసం కాలంలో పాలు దొరకవు... వున్నవన్నీ ప్రాజెక్టు వాళ్లే తీసుకుని సీసాల్లోపోసి ముందు డబ్బులు గుంజి ఆనక పోయటం మొదలెట్టారే, యింటికితెచ్చి విరువు పోయమంటే ఏ పాల వాళ్లు నీళ్లులేకుండా పోస్తారు ? పోయరు. మనం పోయి క్యూలో నుంచొని కార్డు చూపించి తెచ్చుకోవాలీ అంటే అందరూ "పాలమనుషులు" 'కేసు'లు 'కేసు'లు తీసేసుకుంటూ వుంటే మొదట ఆ 'ఖాతా'లేగాని మన మాట ఎవరు వింటారు ? పైగా "ఏందయ్యా? రూపాయి డబ్బులికి కక్కుర్తి ? మేవుఃయింటికాడకి తెచ్చిస్తున్నావుఃగదా ! హాయిగా తీసుకోక ఎందుకీ ఏగబడ్డం" అని ఎవరైనా ఓ వయసులోవున్న పాలసీసాలు యింటింటికి తెచ్చియిచ్చే అమ్మడు అనేసిందో, చీకట్లో మనమొహం మరింత చీకటైపోయే ప్రమాదమూవుంది. అందుకే పాలల్లోకి సీలువేసిన సీసాల్లోకి నీళ్లు ఎలా వెళ్తాయి ? అన్న జిజ్ఞాస. నీళ్లు వేసిన సీసాలలోని పాలు బయటికి ఎలా వస్తాయి అన్న మీమాంస – కర్మ సిద్ధాంతానికి వదిలేసి భారతదేశం సత్యహరిశ్చంద్రుడు పుట్టిన దేశం. యిక్కడ ప్రజాస్వామ్యం గలదూ అనుకుంటూ పూరుకోవడంకన్నా ఏంచేస్తాం ... ? ఎప్పుడైన పేపర్లో పాలలో నీళ్లు కలిపిన నేరానికి గేదెల అప్పలరాజుకి వెయ్యిరూపాయాలు జుల్మానా విధింపు అని చదివి మనం అమ్మో అమ్మో అని గుండె బాదుకోవాలి ... తప్ప ప్రాజెక్టు పాలల్లో నీళ్ల మిస్టరీ ... మళ్లీ మొదటికే వచ్చానా ... సారీ...!

---

యిల్లాలులేని యిల్లు స్మశానంతోనే సమానం. దీపం పెట్టే యిల్లాలు కావాలని వారికోర్కె. నల్గురు సంతానం, అందరికీ వివాహాలు అయినయ్యి. ఇద్దరు ఆడపిల్లలు, యిద్దరు మగపిల్లలు వారికి సంతానం. అదమ్మా పరిస్థితి. నీవు అంగీకరిస్తే, వారు నిన్ను చేసుకుందుకు సిద్ధంగా వున్నారు అన్నారు రామనాథంగారు నీళ్ళు నములుతూ, నాన్న.

నాన్నగారూ ఆడపిల్ల ఎంత ఆదుకున్నా తల్లి-దండ్రులకి బరువే. రవి బి.ఎ. ఫైనల్ లోకి వచ్చాడు. యింక మీగూర్చి నాకు దిగులు లేదు. నాకా మీరు పెద్ద కట్నం యిచ్చి చేయలేరు. అలా అని మిమ్మల్ని కించ పర్చలేదు. మీరు ఏమి చేసినా నా మంచికే చేస్తారు. అందువల్ల మీ మాట నిలబెట్టుకోమని నేను కోరుతున్నాను, అంది. రాధ,

తండ్రి ఆనందంతో రాధని గుండెలకి హత్తుకుని యింత చిన్న వయస్సులో ఎంత జ్ఞానం వుంది తల్లీ. ఈ అసమర్ధుడైన తండ్రిని మన్నించు తల్లీ, అన్నారు.

"అలా అనుకోకండి నాన్నగారూ" అంది రాధ.

'అక్కా ఈ మాట నిజమా? నీవు పరమేశ్వరంగార్ని చేసుకుందుకు ఒప్పుకున్నావా ?" అన్నాడు.

"అవునురా !" అంది రాధ నిర్లిప్తంగా బాధగా "అక్కా,అక్కా, అలా అనటానికి నీకు నోరు ఎలా వచ్చింది:.ఆశలు, ఆశయాలు తీరతియ్యనా, కొనుగోలు దాసి అవుతావా ? అక్కా" అన్నాడు.

"లేదురా మానవత్వంవున్న మనిషిగా నా కర్తవ్యం నెరవేర్చుకుంటున్నాను" రాధ.

"కాదక్కా డబ్బు కోసం, చేసుకుంటు న్నావు !" రవి.

"హుఁ తమ్ముడూ నీవు యిన్నాళ్లూ నన్ను అర్ధంచేసుకున్నది యిదేనా, డబ్బు. మనిషిని సంపాదించదురా మనిషి డబ్బును సంపాదిస్తాడు అన్నది నగ్నసత్యం తమ్ముడూ, నీవు ఎప్పుడో సంపాదించి అటు తల్లిదండ్రు


లను పోషిస్తూ, యిటు నా పెళ్లికోసం; మిగిల్చి ఆదుకుంటావా? చివరకు అవి కలలు కేవలం పగటి కలలుగానే మిగిలిపోతయ్యిరా, ఈ పెద్ద వయస్సులో వార్ని తృప్తి పరచ టమే నా విధి అంది రాధ.

## కలలుకన్న రాధ

"అక్కా చిన్నప్పుడు నీవన్న మాటలు గుర్తుకు వున్నయ్యా?" నన్ను అర్థం చేసు కొనే భర్త కనీసపు కోర్కెలు తీర్చగల్గితే చాలు, ముత్యాలవంటి బిడ్డలు ముగ్గురు చాలు. ముచ్చటైన సంసారం కావాలని కలలు కనలేదు. అక్కలు తీర్చుకున్నారు. మనం అర్థంచేసుకుని మెలిగేం కాబట్టే, మనకి భగవంతుడు యిలా అన్యాయం చేసాడు."


# సూపర్ సర్ఫ్ అన్నిటికంటె అమిత తెల్లగా ఉతుకుతుంది...

## అమిత తెల్లగా!




సూపర్‌సర్ఫ్ పరిశుభ్రపరచటంలో అద్భుతమైన
పాటవం కలది. దాక్కునివున్న మురికిని సహితం
తొలగిస్తుంది—ఇతరులు అసూయపడేలా
మీ బట్టలను అమిత తెల్లగా చేస్తుంది. ఆశ్చర్యం లేదు,
భారతదేశపు బ్రాండ్లలో తలమానికం సూపర్‌సర్ఫ్!

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

లింటాస్-SU-180-140 TL (R)

అన్నాడు రవి గాద్గదిక స్వరంతో పిడికిలి బిగించి.

'తప్పు మన విధి తమ్ముడూ' అంది రాధ.

* * *

రాధ వివాహం అయి అత్తవారింటికి వెళ్లింది. సవతి తల్లి అంటే నిరసన చూపే సంతానం "యింతవయస్సు వచ్చి యిప్పుడు పెళ్లాం కావల్సి వచ్చింది" అన్న పెద్దకూతురు నిరజమాటలు వంటరానిదానివి ఎందుకు వచ్చినట్లు యిక్కడ, తైతక్కలాడటానికా అనే కోడళ్లు.

పెత్తనం చెలాయించటానికి వచ్చింది. అందుకే మురిసిపోతో ముసలి మొగుణ్ణి కట్టుకుంది. సుఖంకాదు కావల్సింది. ఆస్తి పెత్తనం అన్నకొడుకుల మాటలు, రాధకి తలతిరిగినట్లైపోయేది. అయినా అన్నీ భరించి సహనంతో, ఓరిమితో కాలం గడపసాగేది. ఎప్పుడైనా పుట్టింటికి వస్తే "అమ్మా వారా పెద్దవారు. నే లేకపోతే వేళకు అమరదు, పిల్లలా క్రూరతనం, నేను లేకపోతే క్షణం గడవదు, ఎప్పుడన్నా మీరే వచ్చి చూసి పొండమ్మా" అనేది రాధ.

రాధ ఆప్యాయత అనురాగం, సంసారం దిద్దుకునే తీరు తల్లి-దండ్రులకు తృప్తినిచ్చేది. భర్తతో చెప్పి, తమ మిల్లులోనే మేనేజరుగా పుద్యోగం వేయించింది రాధ తమ్ముడు రవికి. భర్తకు అనుమానం రోగం పున్నా, భార్యను ఏమీ అనేవాడుకాదు. భర్త కోర్కెపై సవతినగలు, చీరెలు ధరిస్తే ఆరాలు తీసి ఆరడి చేసేవారు పిల్లలు. రాధ కలలు కల్లలైపోయినయ్యని ప్రత్యక్షంగానరకం అనుభవిస్తుందని రవి మనస్సు రంపపు కోత అనుభవించేది.

రాధ కలలు అలా కరిగిపోయినయ్యి అయినా కసాయివాళ్ల గుండెలు కరిగించి మార్చి మానవత్వం గల మనుష్యులుగా తన మంచితనంతోను, ఓర్మితోను మార్చి నెగ్గిందిరాధ.

ఎక్కడో దూరాన్నుండి గాలిలో తేలిపోతూ విన్పించిందిపాట "కలలుకన్న రాధా" అంటూ రామనాథంగారు, శాంతమ్మగారు ఒకరి మొఖాలు ఒకరు చూసుకుని బరువుగా నిట్టూర్చారు.

రవి అక్కమంచి మనస్సుకు జోహార్లు అర్పించాడు.

రాధ తను అనారోగ్యురాలైనా, బాధపడలేదు కానీ తననుంచి భర్త దాచిన రహస్యం ముల్లులా ఎదలో బాధ కల్గించింది. తనకు చాలా ఆలస్యంగా తెల్సింది అసలు విషయం. తన భర్త ఆపరేషన్ చేయించుకున్నాడని. తను యిక సంతానవతి కాలేదు. కాబోదు. మాతృత్వంకి తాను నోచుకోలేదు. అయినా రాధ కించపడలేదు. సవతి సంతానమే తన సంతానంగా భావించి మాతృత్వం పంచి యిచ్చిన రాధను యిన్నాళ్లకు అమ్మగా గుర్తించిన సంతానాన్ని చూసి సగర్వంగా నా బిడ్డలు అని చెప్పుకుంది రాధ. బిడ్డలు క్షమాపణ చెప్పుకుంటే ఆ తల్లి హృదయం ఎంత ఆనందం పొందుతుందో తన పిల్లలు "అమ్మా మమ్మల్ని క్షమించు" అనగానే అంత ఆనందం పొందింది రాధ.

గతం నెమరు వేసుకుంటున్న రాధకు భర్త పిలుపు ఈ లోకంలోకి తెచ్చి ది. ఆనందంతో రాధ వదనం పున్నమి చంద్రునిలా వెల్గిపోతోంది. కలలుకన్న రాధకు ఈవిధంగా ఫలించాయి తన కలలు —


అమ్మకమునకు ఖాళీ స్థలము

విజయవాడ గాంధీనగరము జ్ఞానోలీవు వీధిలోని 310 చదరపు గజముల ఇంటి ఖాళీ స్థలము అమ్మకమునకు సిద్ధముగా ఉన్నది. మంచి పరిసరములలోనూ మంచి సెంటర్ లోనూ ఉన్నది. ఫిలిం డిస్ట్రిబ్యూషన్ ఆఫీసులకు వ్యాపార తదితర సంస్థలవారికి కూడా అనువైనది. కొనదలచుకున్నవారు ఈ క్రింది అడ్రసుకు వ్రాయవలెను.

బాక్స్‌నెం.48, C/o ఆంధ్రసచిత్రవారపత్రిక, గాంధీనగరము, విజయవాడ—520003.



దేవి పిల్సు REGD.

వాడండి ముఖ్యంగా అలస్యమైన

క్రమముగాకాక పోయిన, బాధతోకూడిన, లేక ఆగిపోయినబహిష్టుకు

SEALED PACKING: 28 & 14 TABLETS

AVAILABLE AT ALL CHEMISTS

MFRS: SEENU & CO., MADRAS-21



డా సి.వి.కె రావ్, B.A., సెక్స్ స్పెషలిస్ట్



వైద్యవిద్వాన్ — వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్నదగుట, శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము, సుఖరోగములకు, వావసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స, విదేశ యంత్రములతో ప్రత్యేక చికిత్స, పోస్టుద్వారా కూడా చికిత్స గలదు.

రావూస్ క్లినిక్

టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700




మజాగా, హుషారుగా, కసిగా యవ్వనాన్ని జుర్రుకోండి!

కసిగా దూకవలసి వచ్చినప్పుడు చచ్చుబడిపోయి ఊరుకుంటారా? మీ కోసం కాసుకున్న యవ్వనాన్ని జుర్రుకోండి. మీరు మాత్రం ఎందుకు వదులు కోవాలి? వేలునొక్కితే చాలు వెండి పూత గల మెరిసే బిళ్ళలు. నేటి టానిక్ రసగుళికలు. కాలం చేజారినా, మీరు బేజారు కాకండి. ఎడతెరిపి లేకుండా, శక్తితో, నిండుగా యవ్వనంతో తులకండి.

శక్తివంతమైన జీవనానికి

ఒకాసా

హార్మో-ఫార్మా లిమిటెడ్ లండన్-బెర్లిన్ వారి ఉత్పత్తి




OKASA CO.PVT.LTD., 12K Gunbow Street, P. B. No. 396 Bombay-400001